# ప్రతి వాహనదారుడు బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి..!!

- మద్యం సేవించి వాహనాలను డ్రైవింగ్ చేయకూడదు...
- తల్లిదండ్రులు, వాహనదారులు ,మైనర్లకు వాహనాలు ఇవ్వకండి
- మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారి మీద కేసులు నమోదు చేస్తాం....
- జిల్లా ఎస్పీ. వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్



**రాయచోటి, మార్చి 12. పెన్ పవర్ ప్రతినిధి.** ప్రతి వాహనదారుడు బాధ్యతగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదు, ఇది రోడ్డు భద్రతకు మరియు మీ వ్యక్తిగత భద్రతకు కూడా చాలా ముఖ్యమని మద్యం సేవించి వాహనాల డ్రైవింగ్ చేయరాదని అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతదేశంలో, మోటారు వాహనాలను నడపడానికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి.

లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధం, మరియు దీనికి జరిమానా ఉంటుంది.లైసెన్స్ పొందడానికి, మీరు రోడ్డు భద్రతా నియమాలు మరియు డ్రైవింగ్ నైపుణ్యాలపై పరీక్షలో ఉత్తీర?త సాధించాలి. ఇది రోడ్లపై మీ భద్రతను మరియు ఇతరుల భద్రతను పెంచుతుంది.డ్రైవింగ్ లైసెన్స్ ఒక ముఖ్యమైన గుర్తింపు పత్రం. ఇది వివిధ అవసరాల కోసం ఉపయోగపడుతుంది.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అంటే మీరు రోడ్డు నియమాలకు కట్టుబడి ఉండాలని మరియు బాధ్యతాయుతంగా డ్రైవ్ చేయాలని అంగీకరించినట్లు.

చట్ట ప్రకారం 18 సంవత్సరాలు నిండని వారు వాహనం నడపరాదు. మైనర్లు వాహనం నడపటం వల్ల వారికి, ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.మైనర్లకు వాహనం ఇచ్చిన వారి మీద చట్టపరంగా కేసులు నమోదు చేస్తాం. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

**తల్లిదండ్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసిన ఎస్పీ.**

లైసెన్స్ లేని, మైనర్లైన మీ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచాలని, ఎల్లప్పుడూ అన్ని ఆధారాలతో, రక్షణతో, డ్రైవింగ్ చేసేలా పిల్లలకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు .నేటి యువతకు ప్రత్యేకంగా ఎస్పీ సందేశం ఇచ్చారు.రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకోవాలని. ఎల్లప్పుడూ రక్షణతో డ్రైవింగ్ చేయాలని. మైనర్లు వాహనం నడుపరాదని. మీ డ్రైవింగ్ లైసెన్స్‌ను ఎల్లప్పుడూ మీతో ఉంచుకోవాలని. అందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని. సెల్ ఫోన్ డ్రైవింగ్ చెయ్యవద్దని.

హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీవి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ యువతకు సూచించారు.

# జాతీయ రహదారి పై స్పీడ్ గన్ ఏర్పాటు అతివేగంగా వెళ్ళే వాహనాలకు చెక్



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 12.**

గూడూరు డిఎస్పీ గీతా కుమారి రోడ్ సేఫ్టీ అవగాహన లో భాగంగా చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై స్పీడ్ గన్ తో వాహనాల వేగం ను పరీక్షించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాలకు మూల కారణం అతివేగం తో పాటు తాగి వాహనాలు నడపడం సెల్ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడమేనని వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవడం ద్విచక్ర వాహనదారులైతే హెల్మెట్లు ఉపయోగించడం వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవడం లాంటివి చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువని తెలిపారు.తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచనల మేరకు రోడ్ సేఫ్టీ లో భాగంగా చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై స్పీడ్ గన్ తో వాహనాల వేగాన్ని తనిఖీలు చేశామని ప్రతి ఒక్కరూ వాహన నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో గతంలో లాగా చలానాలు వేసి వదిలే ప్రసక్తే లేదని కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలియజేశారు.ఆమె వెంట చిల్లకూరు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 12.**

గూడూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెట్టపల్లి గ్రామానికి పోవు దారి వద్ద నేషనల్ హైవే మీద ఏర్పాటు చేసిన ఎస్ ఓ ఎస్ స్థంభానికి గుద్దుకుని పొతుపాలెం ఎస్సీ కాలానికి చెందిన మోర శ్రీనివాసులు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటనా స్థలాన్ని గూడూరు డి ఎస్పి పి గీతా కుమారి పర్యవేక్షించి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే.. పరిటాల శ్రీరామ్..





- పలు వార్డు ప్రజలను కలుస్తున్న శ్రీరామ్ పరిటాల.

**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 12.**సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న శ్రీరామ్ మరో ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ప్రజా సమస్యల్ని పరిష్కరించే దిశగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అడుగులు వేస్తున్నారు. వరుసగా ధర్మవరంలోని పలు వార్డుల ప్రజలతో కలుస్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారు. తాజాగా బుధవారం 8,10,18 వార్డుల ప్రజలు, నాయకులతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ప్రధానంగా కాలనీల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరగడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయలేదని, లోఓల్టేజీ సమస్య, చేనేతలకు కరెంటు సబ్సిడీ అందడం లేదని, 18వ వార్డులో రైల్వే సరిహద్దు గోడ నిర్మాణం, సీసీ కాల్వ నిర్మాణం, మరణ ధృవీకరణ పత్రాలు మంజూరులో ఆలస్యం వంటి సమస్యలు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో ఇద్దరు వ్యక్తులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామానికి చెందిన కుషీదాకి లక్షా 7వేలు, ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన కలవకుర్తి లక్ష్మీనరసమ్మకు 40వేలు మంజూరు కాగా.. ఆ చెక్కులను వారికి అందించారు. మొత్తం ఇద్దరికీ 1లక్షా 47వేల రూపాయల సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎంతవరకైనా ఖర్చు చేస్తుందని శ్రీరామ్ అన్నారు...

# కల్తీ విత్తనాల మోసం మరియు రైతు ఆత్మహత్య గురించి కచ్చితంగా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తాం - హరీష్ బాబు





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 12.**

కల్తీ విత్తనాలతో రైతులను మోసం చేస్తున్నటువంటి వారిపై నిరక్ష్యేపక చర్యలు తీసుకోవాలి – మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

కల్తీ విత్తనాల మోసంతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు – మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

ధర్మవరం మార్చి 12:– ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు మరోసారి తీవ్ర నష్టం ఎదురైంది. జిల్లాలోని శ్రావణి సీడ్స్ అధినేత మధుసూదన్ గుప్తా అక్రమంగా కల్తీ విత్తనాలను విక్రయించడం వల్ల అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు ఖరీదైన విత్తనాలు కొనుగోలు చేసి నాటినా ఆశించిన దిగుబడి రాకపోవడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోయారు. ఈ మోసాన్ని తట్టుకోలేక ధర్మవరం నియోజకవర్గం డి. చెర్లోపల్లి గ్రామానికి చెందిన గుజ్జల మురళి అనే రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెంటనే స్పందించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధిత రైతును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గుజ్జల మురళి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, "మీరు ఎలాంటి ఆందోళన చెందకండి. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ అధికారులతో మాట్లాడి తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షించాలని కోరారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ఇది రైతులు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి నిదర్శనం. రైతుల్ని మోసం చేసే ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా అరికట్టాల్సిన అవసరం ఉంది. అలాగే శ్రావణి సీడ్స్ అధినేత మధుసూదన్ గుప్తాతో బాధిత రైతుకు కచ్చితంగా నష్టపరిహారం అందింపజేస్తామన్నారు.



# ఏపీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం.

- నో ...బ్యాగ్ డే....
- స్కూల్ యూనిఫాంలో మార్పు..



**బ్యూరో రిపోర్ట్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 12.**

పుస్తకాల బరువు తగ్గింపు – సెమిస్టర్ విధానం అమలు...
ఉపాధ్యాయుల శిక్షణ – నూతన కార్యక్రమాలు
పాఠశాలల్లో యాక్టివ్ లెర్నింగ్ విధానం...
పాఠ్యపుస్తకాలు వంటి వేటిపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదని...
.......లాంటి చర్యలు చేపడుతోంది
ఇది మేము కొరుకుతున్నది... ఇదే ...
-విద్య లో రాజకీయాలు ముడి పెట్టడం సరికాదని...
-ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా విద్య ఉండాలి.
-అందరి విద్య అందించే లక్ష్యం.. చిత్తశుద్ధితో సమర్థవంతంగా అమలు చేయాలని...
-విద్య వ్యాపారం మాయం కాకుండా నియంత్రణ చేయలేని...
- ప్రైవేట్ పాఠశాల లలో ఫీజుల దోపిడీ నియంత్రణ కు విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ (%ఋరాజ=వీజ%)ను పునరుద్ధరించాలని..
-విద్య హక్కు చట్టం 2009 అన్ని పాఠశాల లలో అమలు చేయాలని....
- ప్రైవేట్ పాఠశాల లలో విద్యా హక్కు చట్టం 2009 ద్వారా ఉచిత విద్య అడ్మిషన్లు అమలు చేయాలని..
-విద్యలో మరిన్ని సంస్కరణలు... ఈ సంస్కరణలు..
-మన పిల్లల లకు తెలుగు అక్షరాలు చదివేందుకు... రాసేందుకు ...
-గణితం లో... కూడికలు... తీసివేతలు చేసేందుకు వస్తే చాలని.....!!!!
-బడి బయట పిల్లలు బడి లో ఉండేలా చూడాలని ..!!!!!
-విద్య కు బడ్జెట్ లో కేటాయింపు పెంచాలని...
-పాఠశాల లలో బోధన ,బోధనేతర సిబ్బంది, మౌళిక వసతులు కల్పించాలని...
-ఒత్తిడి లేని ఉన్నత మైన విద్య ప్రశాంత వాతావరణంలో అందించాలని....
-మీ విద్య సంస్కరణలు...మా పిల్లల.. భవిష్యత్ తరాల పిల్లల ఉన్నత మైన విద్య అభివృద్ధి దోహదం చేయాలని...
మా కలలను సాకారం చేయాలని కోరుతూ...

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి. దేవాలయాలను పడగొట్టడం కాదు.

( మాజీ సర్పంచ్ బాలుడు).





**కలసపాడు మార్చి 12 పెన్ పవర్.**

కలసపాడు మండలంలోని అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను అందించాలని, రామాపురం మాజీ సర్పంచ్ బాలుడు అన్నారు. బుధవారం మండలంలోని వైయస్సార్సీపి కార్యకర్త అయిన కామిశెట్టి సుధా ఫ్యాన్సీ స్టోర్ వద్ద, మీడియాతో మాట్లాడుతూ, కాశి నాయన మండలంలో కాశిరెడ్డి నాయన క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం కూలద్రోయడానికి కారణమేమని, కాశినాయన భక్తుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని ఫారెస్ట్ అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టి, సంక్షేమ పథకాలను అందించే విధంగా తగిన ప్రణాళికను ఏర్పాటు చేయాలని అన్నారు.

# పంతగాని నరసింహ ప్రసాద్ మెగా జాబ్ మేళ 280 మంది ఉద్యోగాలు

నిరుద్యోగ యువత ఆనందమే నారా లోకేష్ ధ్యేయం ..



**రైల్వే కోడూర్ పెన్ పవర్ మార్చ్ 12.** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో . తిరుపతి, చిత్తూరు, జిల్లాలో ఉన్న ప్రముఖ కంపెనిలు. అమర్ రాజా, మోటరోలా, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్, అపోలో ఫార్మసి కంపెనీల ప్రతినిధులు పంతగాని నరసింహ ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు. విచ్చేసి. సుమారు 280 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది

పంతగాని మాట్లాడుతూ ప్రజలకు, నాకు మధ్య ఏవిధమైన రాజకీయాలు లేవు అని. రైల్వేకోడూరులోని ప్రజలకు ఎప్పుడైనా, పదవి ఉన్నా లేకున్నా, నిరంతరం మీ సేవలో కొనసాగుతానని, ఉద్యోగం కోసం కుటుంబాన్ని వదిలి ఎవరు కూడా విదేశాలలో ఇబ్బంది పడవలసిన అవసరం లేదని అన్నారు

ఉద్యోగం పొందిన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూ, మీరు, మీకుటుంబాలతో సుఖ సంతోషంగా ఉండాలని. బయట రాష్ట్రాలలో ఇబ్బంది పడకూడదని కోరుకున్నారు.

